నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
గురువారం 26 అక్టోబర్ 2023

వేదకాలానికి చెందిన ప్రసిద్ధ నానుడి 'యుద్ధం ఎప్పుడూ మానవుల హృదయాల్లో ప్రారంభమవుతుంద'ని ఎందులో చెప్పారు?
అధర్వణవేదం

వేదకాలంలో రాజులు ప్రజల వద్ద నుంచి వసూలు చేసిన పన్ను?
బలి

వేదకాలంలో రాజుకు విధి నిర్వహణలో సహాయపడిన అధికారులు?
మంత్రి, పురోహితుడు, సేనాని

# హరప్పా ప్రజలు ఆయుధాలను దేనితో తయారు చేశారు?




## భారతదేశ చరిత్ర

1. ప్రాచీన శిలాయుగానికి చెందిన మానవ జాతి?
1. ప్రొటో ఆస్ట్రోలాయిడ్
2. ఇండో ఆర్యులు
3. నీగ్రిటోలు  4. మెడిటరేనియన్లు

2. అతి కఠినమైన (క్వార్ట్‌జైట్) పలుగురాళ్లతో ఏ శిలాయుగం వారు పనిముట్లు తయారు చేశారు?
1. మధ్య శిలాయుగం
2. ప్రాచీన శిలాయుగం
3. నవీన శిలాయుగం
4. పైవేవీ కావు

3. మధ్య శిలాయుగానికి మరొకపేరు?
1. సూక్ష్మ శిలాయుగం
2. స్థూల శిలాయుగం
3. నవీన శిలాయుగం
4. ప్రాచీన శిలాయుగం

4. మధ్య శిలాయుగం పనిముట్లు లభించిన ప్రాంతాల్లో ఒకటి?
1. కశ్మీర్‌లోని శ్రీనగర్
2. కేరళలోని ఎర్నాకులం
3. తమిళనాడులోని తిరునల్వేలి
4. పైవేవీకావు

5. మధ్య శిలాయుగం పనిముట్లు పొడవు ఎంత?
1. 3.5 సెం.మీ  2. 1.5 సెం.మీ
3. 0.5 సెం.మీ  4. 2.5 సెం.మీ

6. వ్యవసాయం ఏ శిలాయుగంలో ప్రారంభమైంది?
1. నవీన శిలాయుగం
2. సూక్ష్మ శిలాయుగం
3. ప్రాచీన శిలాయుగం  4. ఏదీకాదు

7. అస్సాంలోని ప్రాచీన జాతి?
1. యానాదులు  2. అంగామీ
3. ఎరుంబులు  4. పాలయన్‌లు

8. నగర విప్లవం ఏ యుగంలో వచ్చింది?
1. ఎగువ ప్రాచీన శిలాయుగం
2. దిగువ ప్రాచీన శిలాయుగం
3. లోహ యుగం
4. నవీన శిలాయుగం

9. దక్కన్ పీఠభూమిలోని నవీన శిలాయుగం నివాస స్థలాలు?
1. బ్రహ్మగిరి  2. ఉట్నూర్
3. బ్రహ్మగిరి, ఉట్నూర్
4. ఉడిపి

10. చారిత్రక పూర్వయుగం, చారిత్రక యుగాల విభజనకు ఆధారం?
1. నాణేలు  2. లిపి
3. కట్టడాలు  4. పైవన్నీ

11. హరప్పా – మొహెంజోదారోలో నాగరికతలు కనుగొన్న విషయాన్ని సర్.జాన్ మార్షల్ ఏ నగరంలో ప్రకటించాడు?
1. ఢిల్లీ  2. కలకత్తా
3. లండన్  4. పారిస్

12. హరప్పా – మొహెంజోదారో నాగరికతను ''మూల భారతీయ నాగరికత'' అని వర్ణించిన పండితుడు?
1. జాన్ మార్షల్
2. దయారాం సహాని
3. వి.ఎ.స్మిత్  4. స్టువర్ట్ ఫిగట్

13. క్రీ.శ.1990–91లో ''ధోలవీర'' (గుజరాత్ కచ్ ప్రాంతం)లో సింధూ నాగరికత శిథిలాలను కనుగొన్న పురావస్తు శాస్త్రవేత్త?
1. జె.పి. జోషి  2. ఐ.కె. శాస్త్రి
3. కె.యన్.బిస్త్  4. ఆర్.యన్. బిస్త్

14. ''సింధూ నాగరికత'' అనే పదాన్ని ఉపయోగించిన తొలి పురావస్తు శాస్త్రవేత్త?
1. దయారాం సహాని
2. జాన్. మార్షల్
3. కె.సి.సాహు
4. సి.పి. అగర్వాల్

15. కింది జాబితాలను జతపరచండి.

| జాబితా I | జాబితా II |
|---|---|
| 1) కాలిబంగన్ | ఎ. పంజాబ్ |
| 2) మెహెంజోదారో | బి. రాజస్థాన్ |
| 3) హరప్పా | సి. గుజరాత్ |
| 4) సుర్కొటోడా | డి. సింధూ |

1. 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
2. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
3. 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
4. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

16. సింధూ ప్రజలు పండించిన రెండు ప్రధాన పంటలు?
1. వరి, పత్తి  2. చెరకు, రాగులు
3. గోధుమలు – బార్లీ
4. వరి, రాగులు

17. సింధూ ప్రజలు ఆరాధించిన దేవత/దేవుడు?
1. విష్ణు  2. ఇంద్రుడు
3. బ్రహ్మ  4. అమ్మతల్లి

18. సింధూ నాగరికత కాలనిర్ణయాన్ని ఏ పద్ధతిలో కొనసాగించారు?
1. రేడియో–కార్బన్ డేటింగ్
2. రేడియో–మోనో ఫొటోగ్రఫీ
3. రేడియో–థెరపి
4. రేడియో – సింథటిక్ పద్ధతి

19. ఇప్పటివరకు కనుగొన్న హరప్పా నాగరికతా స్థావరాల్లో ఎక్కువ దక్షిణంగా ఉన్న స్థావరం?
1. ఔరంగాబాద్  2. మైసూర్
3. దైమాబాద్  4. బీదర్

20. ఆచార్య యస్.ఆర్.రావు ఎక్కడ తవ్వకాలు నిర్వహించారు?
1. సింధ్  2. పంజాబ్
3. ఉత్తరప్రదేశ్  4. గుజరాత్

21. సింధూ నాగరికత ఏ యుగానికి చెందింది?
1. ప్రాచీన శిలాయుగం
2. మధ్య శిలాయుగం
3. నవీన శిలాయుగం
4. తామ్ర శిలాయుగం

22. సింధూ ప్రజలు మధ్య ఆసియాలోని ఏ దేశంతో విదేశీ వ్యాపారాన్ని కొనసాగించారు?
1. బదక్షాన్  2. సమర్‌ఖండ్
3. మెసపటోమియా  4. చైనా

23. సింధూ నాగరికతకు చెందిన అతి పెద్ద ''డాక్‌యార్డ్'' ఎక్కడ ఉంది?
1. హరప్పా  2. లోథాల్
3. రోపార్  4. కాలీబంగన్

24. ''రావి'' నది ఒడ్డున కేంద్రీకృతమైన సింధూనాగరికత స్థావరం?
1. హరప్పా  2. రంగపూర్
3. చన్హుదారో  4. రోపార్

25. హరప్పా వద్ద జరిగిన తవ్వకాల్లో బయల్పడిన ముద్రికల్లో ఉన్న బొమ్మల ఆకృతి లిపికి శాస్త్రజ్ఞులు పెట్టిన పేరు?
1. సర్ప ప్రాకారం  2. చిత్రలిపి
3. బ్రాహ్మీ లిపి  4. సర్ప–సింధోమం

26. ''లోథాల్'' ఓడరేవు ఏ నదుల మధ్య కేంద్రీకృతమై ఉంది?
1. రావి – బియాస్
2. సింధూ – జీలం
3. యమున – గోఘ్రా
4. బొగావో – సబర్మతి

27. 'సుక్త జెండార్', 'బాల్‌కోట్', 'అల్లాదినో' అనేవి సింధూకాలానికి చెందిన ఏ కేంద్రాలు?
1. వ్యాపార కేంద్రాలు
2. నీటి సరఫరా కేంద్రాలు
3. విద్యాకేంద్రాలు
4. మానవుల అస్థిపంజరాలు లభించిన చోట్లు

28. ''చన్హుదారో'' వద్ద తవ్వకాలు ఎవరు నిర్వహించారు?
1. జాన్ మార్షల్
2. దయారాం సహాని
3. యస్.ఆర్.రావ్
4. ఇ.జె.హెచ్. మ్యాకె

29. సింధునాగరికత కేంద్రాల్లో అధిక పరిశ్రమల గల కేంద్రం?
1. లోథాల్  2. చన్హుదారో
3. కోట్‌దిజి  4. రోపార్

30. కాలీబంగన్ ఇప్పుడు ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్  2. హర్యానా
3. రాజస్థాన్  4. పంజాబ్

31. ప్రాచీన భారతదేశ చరిత్రలో ''మెటలర్జీ'' గురించి మొదట జ్ఞానం కలిగినవారు?
1. సింధూప్రజలు  2. ఆర్యులు
3. మౌర్యులు  4. గుప్తులు

32. సింధూ ప్రజలు భవన నిర్మాణంలో వాడిన కాల్చిన ఇటుకలను ఏ మట్టితో చేశారు?
1. ఎర్రమట్టి  2. ఒండ్రుమట్టి
3. నల్లరేగడిమట్టి  4. ఏదీకాదు

33. ప్రపంచంలోనే తొలి ''టైడల్ సీ పోర్ట్'' (పోటురేవు పట్నం)
1. కాలికట్  2. పారదీప్
3. లోథాల్  4. విశాఖపట్నం

34. భారతదేశ చరిత్రలో తొలిసారిగా గణితశాస్త్ర చిహ్నాలున్న నాగరికత?
1. ఆర్యనాగరితక
2. సింధూనాగరికత
3. గుప్తులకాలం నాటి నాగరికత
4. మౌర్యయుగం నాటి నాగరికత

35. సింధూనాగరికత కాలంలో నెలకొన్న రాజకీయ వ్యవస్థ?
1. నగర–రాజ్యవ్యవస్థ
2. రాజరిక వ్యవస్థ
3. నియంతృత్వం  4. రిపబ్లిక్ వ్యవస్థ

36. సింధూప్రజల మతం విషయంలో జాన్ మార్షల్ ప్రతిపాదించిన ''లింగం–యోని'' ఆరాధన భావాన్ని తిరస్కరించిన చరిత్రకారుడు?
1. ఎ.పి. సిన్హా  2. వి.ఏ. స్మిత్
3. యఫ్. డేల్స్  4. ఆర్.కె. నాథ్

37. సింధూ తవ్వకాల్లో లభించిన ''స్వస్తిక్ ముద్రిక'' దేనికి ప్రతీక?
1. విద్యాభివృద్ధి  2. దురదృష్టం
3. ఆరోగ్యాభివృద్ధి  4. సర్వాభివృద్ధి

38. హరప్పా శవాలను పూడ్చే స్థావరాలను కనుక్కున్నవారు?
1. జాన్. మార్షల్  2. దయారాం సహాని
3. వి.ఎ. మిల్లర్  4. మార్టిముర్ వీలర్

39. తామ్రలోహంతో చేసిన బండిబొమ్మ సింధూ తవ్వకాల్లో ఎక్కడ కనుక్కున్నారు?
1. రోపార్  2. చన్హుదారో
3. దైమాబాద్  4. ధోలవీర

40. ప్రాచీనమైన భారతీయ వైద్యానికి (ఆయుర్వేదం) సంబంధించిన మూలాలు ఏ వేదంలో కనబడతాయి?
1. యజుర్వేదం  2. సామవేదం
3. రుగ్వేదం  4. అధర్వణవేదం

41. హరప్పా ప్రజలు వాడిన ఆభరణాలు ఏ లోహంతో చేయలేదు?
1. బంగారం – వెండి
2. దంతం – అస్థికలు
3. కాపర్ – విలువైన రాళ్లు
4. వైట్ మెటల్ – మిశ్రమధాతువు

42. సింధూ నాగరికతలో ఏ పంట చిహ్నం కనుక్కోలేదు?
1. వరి  2. గోధుమ
3. చెరకు  4. బార్లీ

43. హరప్పా ప్రజలు వాడిన ఆయుధాలు దేనితో తయారు చేశారు?
1. శిల  2. రాగి
3. కంచు  4. పైవన్నీ

44. సింధూ నాగరికత కాలంలో కొలతలు ఏ పద్ధతిలో ఉండేవి?
1. దశాంశ పద్ధతి  2. ఏకాంశ పద్ధతి
3. ద్విదశాంశ  4. పైవేవీ కావు

45. సింధు ప్రజలకు తెలియని లోహం?
1. రాగి  2. కంచు
3. ఇనుము  4. ఏదీ కాదు

46. హరప్పా సంస్కృతిలో మట్టితో చేసిన గుర్రం బొమ్మ దొరికిన ప్రదేశం ఏది?
1. బగల్‌కోట  2. చన్హుదారో
3. రోపార్  4. లోథాల్

47. హరప్పా నాగరికత ప్రజలు వరిధాన్యం పండించినట్లు (వ్యవసాయం చేసినట్లు తెలిపే చిహ్నాలు) ఏ తవ్వకాల్లో తెలుస్తుంది?
1. లోథాల్ – రంగాపూర్
2. రోపార్– కాలీబంగన్
3. అలంగీర్‌పూర్ – హరప్పా
4. హరప్పాలోని అన్ని స్థావరాల్లో

48. ఆర్యుల దండయాత్రలు హరప్పా సంస్కృతి పతనానికి కారణమని నమ్మిన పండితుడు?
1. మార్టిమర్ వీలర్
2. జాన్ మార్షల్
3. అలెగ్జాండర్ కన్నింగ్ హామ్
4. ఆర్.డి. బెనర్జీ

49. సింధూ, మెసపటోమియా ప్రజల మధ్య వ్యాపారానికి నిస్సందేహంగా ఒక ప్రవేశ ఓడరేవుగా (ఎంట్రిపోర్ట్‌గా) కింది ఏ ఓడరేవు ఉండేది?
1. ఈలం  2. ఒమన్
3. బహరాన్  4. అఫ్గానిస్థాన్

50. క్రీ.శ. 1875 సింధూ నాగరికతకు చెందిన ఎద్దుబొమ్మతో ఉన్న ఒక ముద్ర గురించి వ్యాసం రాసిన పండితుడు?
1. కె.యస్. దీక్షిత్
2. చార్లెస్ ఫ్యాబ్రి
3. హెడ్.డి.సంకాలియా
4. అలెగ్జాండర్ కన్నింగ్ హామ్

51. కింది వాటిలో ఇండో – ఆర్యన్ భాష కానిది?
1. ఆవెస్త  2. ఇంగ్లిష్
3. అరబిక్  4. పర్షియన్

52. ఆర్యుల ''జన్మస్థానం'' విషయంలో నేడు అత్యధిక మంది పండితులు అంగీకరించిన ప్రాంతం?
1. రష్యా  2. మధ్య ఐరోపా
3. హంగేరి మైదానం
4. ఆక్సాస్ మైదాన భూమి

53. ''ప్రపంచమే భగవంతుడు'', ''భగవంతుడే నా ఆత్మ'' అనే భావాన్ని వ్యక్తం చేసింది?
1. రుగ్వేదం  2. బ్రాహ్మణాలు
3. బ్రహ్మసూత్రాలు  4. ఉపనిషత్తులు

54. కింది వాటిలో ''గాయత్రీ మంత్రాన్ని'' కలిగి ఉన్నది ఏది?
1. రుగ్వేదం  2. యజుర్వేదం
3. సామవేదం
4. బృహదారణ్యక ఉపనిషత్తు

55. మొత్తం పురాణాల సంఖ్య
1. 12  2. 14  3. 16  4. 18

56. దక్షిణ పథాన్ని ఆర్యావర్తన విస్తరణ చరిత్రలో విశిష్ట స్థానం ఉన్న రుషి?
1. విశ్వామిత్రుడు  2. వశిష్టుడు
3. అగస్త్యుడు  4. యాజ్ఞవల్క్యుడు

57. వేదకాలంలో ''ద్విజ'' రెండు మార్లు పుట్టిన వాడు) అనే పదాన్ని కింది వారిని సూచించడానికి ప్రయోగించారు?
1. బ్రాహ్మణులు  2. క్షత్రియులు
3. వైశ్యులు  4. పై వారందరినీ

58. వేదకాలంలో అత్యధిక ప్రజాదరణ పొందిన ''స్టాండర్డ్ యూనిట్ వస్తుమార్పిడికి, కొనుగోలుకు సంబంధించింది?
1. ఆవు  2. బంగారు నిష్క
3. ఆవు, బంగారు నిష్క  4. పణ

59. గాయత్రీ మంత్రం సూర్యకుటుంబంలోని ఏ దేవత/దేవుణ్ణి ఉద్దేశించి చెప్పడం జరిగింది?
1. మిత్ర  2. పుషాన్
3. సావిత్రి  4. విష్ణుఉరుక్రమ

60. రుగ్వేద కాలంలో సభ – సమితి సమావేశాలకు అధ్యక్షత వహించింది?
1. యువరాజు  2. పురోహితుడు
3. సేనాధిపతి  4. రాజు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1–3 | 2–2 | 3–1 | 4–3 |
| 5–4 | 6–1 | 7–2 | 8–3 |
| 9–3 | 10–2 | 11–3 | 12–4 |
| 13–1 | 14–2 | 15–4 | 16–3 |
| 17–4 | 18–1 | 19–3 | 20–4 |
| 21–4 | 22–3 | 23–2 | 24–1 |
| 25–2 | 26–4 | 27–1 | 28–4 |
| 29–2 | 30–3 | 31–1 | 32–2 |
| 33–3 | 34–2 | 35–1 | 36–3 |
| 37–4 | 38–4 | 39–2 | 40–1 |
| 41–4 | 42–3 | 43–4 | 44–1 |
| 45–3 | 46–4 | 47–1 | 48–1 |
| 49–3 | 50–4 | 51–3 | 52–3 |
| 53–3 | 54–1 | 55–4 | 56–3 |
| 57–4 | 58–3 | 59–3 | 60–4 |

తెలుగు అకాడమీ సౌజన్యంతో